ANDHRA JYOTI, VIJAYAWADA Regd No. H/VJ 37

12316 ఉదయం

★★★ Telephones : 74212, 74343

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

చందా రేట్లు

	ఏజెంట్‌ద్వారా	పోస్టుద్వారా
	రు పై	రు పై.
ఒక నెలకు	5-40	6-00
మూడు నెలలకు	16-20	18-00
ఆరు నెలలకు	31-40	35-00
సంవత్సరానికి	62-80	70-00

మేనేజింగ్ డైరెక్టర్, 'ఆంధ్రజ్యోతి' పో. బా. నెం. 712 – విజయవాడ-10.

సంపుటి 14
సంచిక 347

విజయవాడ, జూన్ 22, 1974 శనివారం

4 పేజీలు
18 పైసలు

Phone No. 448
Srinivasa Tutorial College
MATWADA - WARANGAL
MEDICAL ENTRANCE పరీక్షలు
వరంగల్ కాకతీయ మెడికల్ కళాశాల ఉస్మానియా మెడికల్ కళాశాల మరియు గాంధీ మెడికల్ కళాశాలల Entrance పరీక్షలకు Coaching Classes ఈ నెల 24 వ రాత్రి మండి ప్రారంభింపబడుచున్నవి చదవలసిన విద్యార్థులు ప్రిన్సిపాల్ గారిని సంప్రతించండి
Principal
N. Harinatha Babu, B Sc., B E.(MECH)

కొత్త పన్నులు లేకుండా 20.42 కోట్ల లోటుతో రాష్ట్రం బడ్జెట్

నాగార్జునసాగర్‌కు ప్లానింగ్ కమిషన్ అదనంగా పది కోట్లు ఇవ్వనున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జూన్ 21—

ఆంధ్రప్రదేశ్ 1974–75 బడ్జెట్‌ను 20.42 కోట్ల రూపాయల లోటుతో ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు నేడు అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. దీనిలో కొత్త పన్నుల ప్రతిపాదన లేవీ లేవు.

అయితే కొత్త పన్నులను ఏ క్షణంలోనైనా విధించవచ్చునని అందుకు ప్రజలు సిద్ధంగా వుండాలని ముఖ్యమంత్రి సూచనప్రాయంగా చెప్పారు

ఈ ఏడాది రెవిన్యూ ఖాతాక్రింద ఆదాయం 441.70 కోట్లు కాగా, వ్యయం 427.61 కోట్లు వుంటుందని అంచనావేశారు. పెట్టుబడి వ్యయం ప్రజల నుంచి సేకరించిన ఋణాలకు వడ్డీ చెల్లింపును పరిగణనలోకి తీసుకొంటే మొత్తం లోటు 20.42 కోట్లు వుంటుంది.

ఆర్థిక మంత్రి శ్రీ రామకృష్ణారెడ్డి అస్వస్థతగా వున్నందువల్ల ముఖ్యమంత్రి అసెంబ్లీలో బడ్జెట్ ప్రతిపాదించారు. బడ్జెట్ ప్రసంగాన్ని తెలుగులో చదవడానికి ఆయనకు 15 నిమిషాలు పట్టింది.

కౌన్సిలు సభానాయకుడు శ్రీ వి. కృష్ణమూర్తి నాయుడు బడ్జెట్ ప్రతిపాదించారు. ఈ ప్రసంగం తడవడానికి ఎది నిముషాలు పట్టింది.

పూర్వపు ఆర్థిక మంత్రుల వద్దిలోనే ఇప్పుడు కూడా బడ్జెట్‌లో కొత్త పన్నుల పాదుకలు చేయలేదు. అయితే ఎక్కడంలోనైనా పన్నులు విధించ వచ్చునని అందుకు ప్రజలు సిద్ధకావాలని ముఖ్యమంత్రి సూచన ప్రాయంగా చెప్పారు.

రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ గణనీయంగా పుంజుకొంటున్నదని ఆయన అన్నారు. 1973–74లో రాష్ట్ర ఆదాయం పెరుగుదల 12 శాతం వుంటుందని అంచనావేసినట్లు ఆయన చెప్పారు.

మూడు ప్రాంతాలలో ప్రత్యేక అభివృద్ధి కార్యక్రమాలకు అనువు కేటాయింపులు జరిపినట్లు శ్రీ వెంగళరావు చెప్పారు.

తెలంగాణా అభివృద్ధి కార్యక్రమాలకు 2 కోట్లు, రాయలసీమకు 1.88 కోట్లు, కొస్తా ప్రాంతానికి ఆరుకోట్లు కేటాయించినట్టు ఆయన చెప్పారు.

బడ్జెట్ ప్రసంగం

ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు కొత్త బడ్జెట్‌ను ప్రవేశపెడుతూ ఇలా ప్రసంగించారు.

1974 మార్చి నెలలో శాసనసభ సమావేశం కొద్ది కాలంపాటు మాత్రమే జరిగింది

సాయిలోని యోగదాన్య ధరల మూడీ సంఖ్య 1973 డిసెంబరు నెలాఖరుకు 260 వుంటే మన రాష్ట్రంలో ఆ సంఖ్య 244 గా వుంది 1974 మార్చి అవిల నాటికి మూడీ సంఖ్య 275; అదే నెలలో రాష్ట్ర మూడీ సంఖ్య 258

రబీ పాగు పరిధంగా 1973.74 లో ఆహారధాన్యాలు పుష్కలంగా 80 లక్షల టన్నులకు మించవచ్చు–అంటే ఇదివరకే అనుకున్నదానికన్న మరొక రెండు లక్షలు ఎక్కువ వుంటుందన్నమాట తత్ఫలితంగా ఈ ఏడాది దాన్యసేకరణ లక్ష్యం కన్న ఎక్కువ వుండవచ్చు కూడా. కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన ఆరు లక్షల టన్నుల సాగు. అంటుకి ఏడు లక్షల టన్నులదాన్యం సేకరించబడింది రబీ పంటలలో వరుసగా 50 వేల టన్నుల దియరం సేకరణ కావచ్చు. సేకరణ, ఎంజీ అమలు జరిపడం— ఈ కార్యక్రమాలన్నీ పటిష్టంగా నిర్వహించడం మూలంగా, చెప్పుకోతగ్గ విందను కూడా చేకూర్చుకోగలిగాం. కేంద్ర సమీకరణలో మన భాగాన్ని మనం మనుకూర్చి రాలా రాను కరువుకాలానికి పనికొచ్చేటట్లు నిల్వలు వున్నాం

కేంద్ర ప్రత్యేక సహాయం

రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతాల సత్వర అభివృద్ధికిగాను ఆరు సూత్రాల పథకం ప్రకారం నేను ప్రణాళికలో ప్రత్యేక సహాయం కింద రు 90 కోట్లను కేటాయించినట్లు కేంద్ర ప్రభుత్వం తెలియచేసింది గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను రాష్ట్ర రాజధాని అభివృద్ధికిస్తే కేంద్ర సహాయానికి అదనంగా ఈ రు 90 కోట్ల సహాయం చేకూరుతుంది నగర అభివృద్ధి పథకానికి ప్రణాళికా సమితి ఆమోదించాక, రాజధాని అభివృద్ధికి చేందిన అయినవ ప్రణాళిక కేటాయింపులు నిర్ణయించడం జరుగుతుంది. ఈ సంవత్సరపు ప్రత్యేక సహాయపు కేటాయింపు వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి 18 కోట్లు; రాష్ట్ర రాజధాని అభివృద్ధికి ఒక కోటి రూపాయలు ఈ ప్రత్యేక సహాయపు మొత్తం తెలంగాణా రాయలసీమ, కోస్తా ఆంధ్ర ప్రాంతాలకు రు 3.2 గా వుంటాయని కూడా కేంద్ర ప్రభుత్వం మాకు చెప్పింది ప్రణాళికా సమితి ప్రతిపాదించే మార్గదర్శకాలనుగుణంగా, ఈ మూడు ప్రాంతాల ప్రణాళికాభివృద్ధి పనులతో సహా ప్రణాళిక, పతకాలను రూపొందించి, సత్వరమే అమలు జరపడం మా తక్షణ కర్తవ్యంగా వుంటుంది. కేంద్ర విశ్వవిద్యాలయ విషయంలో ప్రత్యేకశ్రద్ధ వహించి త్వరగా ఏర్పాటు చేయడం గురించి కూడా కేంద్ర ప్రభుత్వం తగు శ్రద్ధ చూపిస్తున్నది.

1974–75 వార్షిక ప్రణాళిక

మొత్తం అభివృద్ధి వివరాలన్ని అది

(మిగతా 8వ పేజీలో)



"అనుచరులులేని నాయకత్వం"

"ధరల అదుపు విషయాన్ని ప్రస్తావించని బడ్జెట్"

—ప్రతిపక్ష సభ్యుల విమర్శ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 21—నేడు శాసన సభలో ఎనిమిదవ 1974–75వ సంవత్సరం బడ్జెట్ ప్రతిపాదనలపై ప్రతిపక్ష సభ్యులు తీవ్రమైన విమర్శలు చేశారు. ప్రస్తుత తీవ్ర సమస్య అయిన ధరల పెరుగుదలను అదుపులోకి తెచ్చేందుకు రాష్ట్రానికి సత్వరంగా ఎలా సమకూర్చుకోవడం అనేదానిపై ముఖ్యమంత్రి ఎక్కువ శ్రద్ధ వహించాలని సలహా ఇచ్చారు.

ఆహారధాన్యాల కొరత తగ్గుతూన్నదని సాధించాం చేసుకొని ప్రతిపాదనకు వ్యతిరేకంగా ప్రభుత్వ ఎంజీ వ్యవస్థను నెలకొల్పి ప్రతిపాదనకు కూడా పరిష్కారం చూపలేకపోయింది. కేంద్ర ప్రభుత్వం సహాయం లభించే రాష్ట్రంలో అభివృద్ధి పాదించగలదని ఆశించడానికి ఎక్కడ నాకు కనుపించలేదు అని శ్రీ వి శ్రీకృష్ణ వ్యాఖ్యానించారు

కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ రిజవాన్ "ఇది రేపు మిర్చి ప్రభుత్వం అని అనిపించారు.

శ్రీ వంగా సత్యనారాయణ ఒక అడుగు చేసూ ఆర్థిక ధరలతో బాధపడుతున్న ప్రజలపై మోపే పన్నుపై తాడుపంపలే వున్నదని పేర్కొన్నారు

ఆర్థిక మా ద్యాన్ని దోహదంచేసే ఆర్థిక అని మార్క్సిస్టు సభ్యుడు శ్రీ ఓంకార్ అన్నారు.

తెలంగాణా అభివృద్ధికి తగిన నిధులు కేటాయించలేదని శ్రీ మతి ఉమ్మారెడ్డి అన్నారు.

మరొక తెలంగాణా సభ్యుడు శ్రీ కొండారెడ్డి కూడా ఇదే అభిప్రాయం వెలిబుచ్చారు. ఇది తెలంగాణాలో మరొక ఆందోళన దారితీసినా ఆశ్చర్యపడి నక్కరలేదు అన్నారు.

నిరుద్యోగం, దారిద్ర్యం ప్రజలకు కలిగించి సంపాదించి పెడే ఈ బడ్జెట్ మొదలికన్నీ దు మిదహా మరేమీలేదు. నిరుద్యోగం, ధరల పెరుగుదల గురించి ప్రస్తావన లేదని శ్రీ ఎ శ్రీరాములు అన్నారు.

ఇదొక ప్రమాదకరంగా వున్నదని, ప్రభుత్వం త్వరగా కళ్ళు తెరవకపోతే ఎదురవబోయే పరిణామాలు తీవ్రంగా వుంటాయని శ్రీ ఎ వి కె రావు హెచ్చరించారు.

(మిగతా 3 వ పేజీలో)

చౌంబ్ రంగంలో పాక్ సైనికుల కాల్పులు

ఆమ్రూ జూన్ 21— పంజాబ్ రంగం అఖ్నూర్‌లో భారత సమీపంలో జూన్ 17వ తేదీ అర్ధరాత్రి భారతీయ సైనిక దళాలపై పాకిస్తాన్ సైనికులు కాల్పులు జరిపారు.

ఇదే కన్నుంగా లేకుండా వారు అయిదు నిమిషాలపాటు కాల్పులు జరిపారు.

భారతీయ సైనికులు ప్రతీకారంగా కాల్పులు జరపలేదు

ఫ్రాన్స్ బ్యాంకు రేటు

పారిస్, జూన్ 21— ఫ్రాన్స్ బ్యాంకు రేటును 9 శాతానికి పెంచింది.

అధిక వడ్డీరేటు ప్రకటించడం ఫ్రాన్స్ కరెన్సీ విలువ పెరుగుదలకు దోహదం చేస్తుందని ఆశించారు. ఫ్రాన్స్ ఎక్స్‌ఛేంజ్ మార్కెట్‌లో నిన్న ఫ్రాంకు విలువ పెరిగింది

అధికాహారోత్పత్తి పట్ల ప్రత్యేక శ్రద్ధ: ప్రధాని అధ్యక్షతన క్యాబినెట్ కమిటీ ఏర్పాటు

న్యూఢిల్లీ, జూన్ 21— ఆహార వ్యవసాయ సంబంధమైన వివిధ అంశాల ఎరిపేందుకు ప్రధానమంత్రి అధ్యక్షతన మంత్రివర్గ కమిటీ ఏర్పాటు అయింది

కొత్త కార్యవర్గం కదిపిన నెలలో చేసిన నిర్ణయం మేరకు ఈ ఏర్పాటు జరిగింది. ఆహారం, వ్యవసాయం ముఖ్యంగా ఆహారోత్పత్తి సంబంధి సమస్యలను దూరం చేయడం ప్రధాని అధ్యక్షతన ఉన్నత స్థాయి సంఘం ఏర్పాటుకు కార్యవర్గం నిర్ణయం చేసింది.

సంఘంలో ఇద్దరు సభ్యులు: వ్యవసాయ మంత్రి శ్రీ జగజీవన్ రామ్ ఆర్థిక మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం, కమ్యూనికేషన్ల మంత్రి శ్రీ విద్యాచరణ్ శుక్ల.

వాటియాలా మాజీ మహారాజా అంత్యక్రియలు

పటియాలా, జూన్ 21— పటియాలా మాజీ మహారాజా, పటియాలా అకాలీ యువ నేత పంజాబ్ మాజీ ముఖ్యమంత్రి సర్దార్ ఇక్బాల్ సింగ్ ఢిల్లీలో గుండెపోటుతో మరణించారు. అంత్యక్రియలు జరిపారు.

పాత ధరలకే ఎరువుల విక్రయం

కేంద్ర ప్రభుత్వం ఆదేశం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 21— జూన్ ఒక అమ్మకపు పక్షం అయిన ఎరువులను పాత రేట్లకే విక్రయించవలసిందిగా కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశించింది

ఈ విషయాన్ని వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ జగజీవన్ రామ్ నేడిక్కడ ప్రకటించారు.

ఎరువుల కొరతను తగ్గించడం కోసం ఎరువుల తయారీదారులు, పంపిణీదారులు ఎరువుల విక్రయం పాతధరలకు కూడా ప్రభుత్వం ఆదేశించిందని కేంద్రానికి తెలియజేసిన ముఖ్యమంత్రి ఒక లేఖ ద్వారా తెలియజేశారు.

ముఖ్యగమనిక: ఈ చిత్రం టైటిల్సు ప్రత్యేకముగా చూడుడు

అందరూ దొంగలే

నిర్మాత అక్కినేని ఆనందరావు
దర్శకుడు వి.బి.రాజేంద్రప్రసాద్ B.Sc.

4 వారాలు

అన్నపూర్ణా పిలింస్ లిమిటెడ్

ఉభయ శాసనసభలనుంచి ప్రతిపక్ష సభ్యుల వాకౌట్

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 21— ఉభయసభలలో మే బడ్జెట్టు ప్రతిపాదనలను ప్రవేశపెట్టడంలో అయోమయం వల్ల ప్రతిపక్షాలకు ఆలస్యమైంది ప్రతిపక్షంలోని ఒక వర్గం సభనుంచి వాకౌట్ చేసింది

అసెంబ్లీలో బడ్జెట్ ప్రతిపాదనలను ప్రతిపాదించడానికి ముఖ్యమంత్రి లేవగానే, ప్రతిపక్ష నాయకుడు శ్రీ వి. కృష్ణారావు జరిగిన సంఘటనలో రైల్వే సమ్మె సందర్భంలో రైల్వే కార్మికులపై జరిపిన విచ్చలవిడి కాండ పాటించు తర్వాతనే బడ్జెట్ ప్రతిపాదనలు చేపట్టాలని స్పీకర్ శ్రీ సి. రంగారెడ్డిని కోరారు.

శ్రీ ఎ శ్రీరాములు, మార్క్సిస్టు పక్ష నాయకుడు శ్రీ ఎం. ఓంకార్ గన్నవరంలో పోలీసు అత్యాచారాలపై తాము యిచ్చిన వాయిదా తీర్మానాలను చర్చకు తీసుకోవాలని స్పీకర్‌ను కోరారు.

ఆర్థిక మంత్రి శ్రీ రామకృష్ణారెడ్డి ఆరోగ్యపరిస్థితిని గురించి సభకు తెలియచేయాలని ముఖ్యమంత్రిని శ్రీ వి. కె. రావు కోరారు.

శ్రీ రామకృష్ణారెడ్డి ఆరోగ్యం క్రమంగా బాగున్నదని, మరికొంతకాలం విశ్రాంతి తీసుకోవాలని వైద్యులు సూచించడం జరిగిందని ముఖ్యమంత్రి తెలియచేశారు.

వాయిదా తీర్మానాలను చర్చించి పోలీసు కాల్పుల ఘటనపై సభకు తెలియచేస్తానని స్పీకర్ చెప్పారు.

దానితో కమ్యూనిస్టు, మార్క్సిస్టు పక్షాల సభ్యులు శ్రీ ఎ శ్రీరాములు, శ్రీ వి గోపాలరావుల నాయకత్వాన ప్రోగ్రెసివ్ డెమొక్రాట్స్ సభనుంచి వాకౌట్ చేశారు.

తిరిగి సాయంత్రం 4.05 గంటలకు ముఖ్యమంత్రి బడ్జెట్ ప్రతిపాదనలను సభకు సమర్పించారు.

మండలిలో వాకౌట్

సమ్మెచేసిన రైల్వే ఉద్యోగులపట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరికి నిరసన వ్యక్తంచేసూ శాసనమండలిలో ఉభయ కమ్యూనిస్టు సభ్యులు వాకౌట్ చేశారు.

సభ ప్రారంభం కాగానే కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ కె. ఎల్ మహేంద్ర లేచి, తొలగించిన రైల్వే కార్మికులను తిరిగి తీసుకోవాలని, జైలులో వున్నవారిని విడుదలచేయాలని, వారిపై విధించిన క్రమశిక్షణ చర్యలను అంతమొందిస్తామని ప్రభుత్వం హామీ ఇవ్వాలని అన్నారు.

శ్రీ యు తులసి రావు, శ్రీ వి కృష్ణారావు మార్క్సిస్టు సభ్యులు శ్రీ గుమ్మడి నర్సయ్య, సభ్యుడు శ్రీ డి సూర్యప్రకాశరావు, శ్రీ వి ఏ రామారావు, శ్రీ మహేంద్ర లేవి సమర్థించారు

ఆ తరువాత శ్రీ డి ఎస్ వి రెడ్డి రైల్వే సమ్మెపై ప్రతిపాదించిన వాయిదా తీర్మానానికి సభాధ్యక్షులు శ్రీ తోట రామస్వామి అనుమతి యివ్వలేదు.

ఈ తర్వాత బడ్జెట్ ప్రతిపాదనలు సభ ముందు ఆలస్యంగా చేయబడినందున సభ వాయిదా పడింది.

పరిశ్రమలకు ముడి సరకుల బ్యాంకు

ఏర్పాటును కేంద్రం యోచిస్తున్నట్లు వాణిజ్యశాఖ కార్యదర్శి వెల్లడి

న్యూఢిల్లీ, జూన్ 21 చిన్న వ్యాపారస్థులకు, పరిశ్రమలకు సహాయం చేయడానికి 'ముడి సరుకుల బ్యాంకు'ను ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తున్నట్లు కేంద్ర వాణిజ్య శాఖ కార్యదర్శి శ్రీ ఎ టి దేశాయ్ అన్నారు.

ఈ విషయంపై కేంద్ర వాణిజ్య శాఖ రాష్ట్రాలకు వ్రాస్తున్నట్లు ఆయన తెలిపారు

ప్యాకర్లకు కావలసినవి మధ్యవర్తులు, వాటిని పల్లెలకు మధ్య ఎంతో వ్యత్యాసం వున్నదని అయన అన్నారు.

ఎగుమతుల ప్రోత్సాహానికి దోహదంచేసే విధానాలు కార్యక్రమాలను గురించి ఆయన ప్రస్తావించి, హెచ్చుగా ఎగుమతికి అవకాశం వున్న ఉత్పత్తులను ఎన్నిక చేయడానికి రెండు సంవత్సరాలక్రితం 12 కమిటీలను నియమించినట్లు తెలిపారు.

లేబర్ ప్రభుత్వానికి వరుసగా మూడవ ఓటమి

లండన్, జూన్ 21— బ్రిటన్‌లో అధికారంలో వున్న మైనారిటీ లేబర్ ప్రభుత్వం నేడు మూడవసారిగా పార్లమెంటులో ఓడిపోయింది దీనితో త్వరగా ఎన్నికలు జరపవలసిందిగా ప్రధాని హెచ్ విల్సన్ ఆయన మద్దతుదారుల ఒత్తిడి అధికమయింది

అయితే నేడు జరిగిన వోటింగ్ ఆర్థిక తీర్మానం కాబట్టి ప్రభుత్వం పదవి రాజీనామా చేయవలసిన అవసరం లేదు.

1974 జూన్ 22 శనివారం	1974 జూన్ 23 ఆదివారం
శ్రీ ఆనంద నామ సంవత్సర ఆషాఢ శు నిదియ: ఉ॥ 6.19 తదియ: రా॥ 3.52 పునర్వసు ఉ॥ 11.01 వర్జ్యం: సా॥ 6.28 లకు	శ్రీ ఆనంద నామ సంవత్సర ఆషాఢ శు తదియ: రా॥ 1.21 పుష్యమి: ఉ॥ 9.21 వర్జ్యం: రా॥ 9.16 నుంచి 10.45 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసోమా జ్యోతిర్గమయ"

సిక్కింలో ప్రజాస్వామ్యం

హిమాలయ రాజ్యమైన సిక్కింలో తరతరాల ఫ్యూడల్ పాలనకు స్వస్తి జరిగింది. స్వేచ్ఛగా జరిగిన ఎన్నికలద్వారా ఏర్పడిన అసెంబ్లీ గురువారంనాడు నూత్న రాజ్యాంగాన్ని ఆమోదించడంతో అక్కడ ప్రజాస్వామ్యం నెలకొంటున్నది.

అయితే, ఈ పరిణామాన్ని నిరోధించడానికి సిక్కిం చోగ్యాల్ తుది ప్రయత్నం చేయకపోలేదు. ఆయన అభిమానులైన అధికారులు అసెంబ్లీ నూత్న రాజ్యాంగాన్ని ఆమోదించకుండా చేయడానికి, అసలు అసెంబ్లీ భవనంలోనికి సభ్యులు ప్రవేశించకుండా చేయడానికి యత్నించారు. కాని, వారి ప్రయత్నాలు విఫలమైనాయి.

నూత్న రాజ్యాంగం ప్రకారం సిక్కిం చోగ్యాల్ నామమాత్రపు రాజ్యాధినేతగానే మిగులుతున్నాడు. ఆనలైన అధికారాలన్నీ అసెంబ్లీకి, మంత్రివర్గానికి దఖలుపడుతున్నాయి. ఉదాహరణకు, ఏదైనా ఒక బిల్లును అసెంబ్లీ ఆమోదించిన తర్వాత, అది తనకు నచ్చకపోతే కొద్దినెలలు మాత్రమే చట్టం కాకుండా చోగ్యాల్ నిలిపివుంచగలడు. రెండవసారి దాన్ని అసెంబ్లీ ఆమోదించిన తర్వాత, చోగ్యాల్ మరి దాన్ని తిరస్కరించడానికి వీలులేదు. దాన్ని భారత ప్రభుత్వపు పరిశీలనకు అతడు పంపించవచ్చు. కాని, భారత ప్రభుత్వపు తుదినిర్ణయాన్ని అతడు శిరసావహించవలసి వుంటుంది.

నిజానికి, చోగ్యాల్ అభ్యర్థనపైననే సిక్కింకు నూత్న రాజ్యాంగం ముసాయిదాను భారత ప్రభుత్వం నియమించిన సలహాదారు సమకూర్చించడం జరిగింది. అయితే, ఈ రాజ్యాంగం కారణంగా తనకు అనూచానంగా వస్తున్న అధికారాలు పోతున్నందున, దాన్ని నిరోధించడానికి ఆయన మొన్న మరొక ప్రయత్నం చేసినట్లు అనుకోవాలి.

నూత్న రాజ్యాంగం ప్రకారం చోగ్యాల్‌కు అధికారాలు తగ్గుతున్నా, రాజ్యాధినేతగా ఆయన హోదా, తదితర సౌకర్యాలు అన్నీ యథాతథంగా మిగులుతున్నాయి. అసలు వీటిని కూడా ఆయన కోల్పోయి వుండవలసింది. క్రిందటి సంవత్సరం సిక్కింలో రాజరికపు పాలనకు, ఫ్యూడల్ వ్యవస్థకు వ్యతిరేకంగా పెద్ద తిరుగుబాటు జరిగింది. ప్రజలలో అధిక సంఖ్యాకులు నేపాలీలైనా, అల్పసంఖ్యాకులైన భూటియాలు, లెప్చాల చేతులలో అధికారం కేంద్రీకృతమై వున్నది. దీన్ని వ్యతిరేకిస్తూ ప్రారంభమైన ప్రజోద్యమానికి తట్టుకొనలేక చోగ్యాల్ భారత ప్రభుత్వపు సహాయాన్ని అర్థించాడు. సిక్కిం తన రక్షణలోని రాజ్యం కనుక, భారత ప్రభుత్వం దాని రాజకీయ వ్యవహారాలలో కలుగజేసుకొనక తప్పలేదు. ప్రజాస్వామిక సంస్కరణలకు అంగీకరించే షరతుపై ఆయన పదవిని కాపాడడానికి భారత ప్రభుత్వం సమ్మతించింది.

క్రిందటి ఏప్రిల్‌లో జరిగిన ఎన్నికలలో 32 మంది సభ్యులుగల అసెంబ్లీలో సిక్కిం కాంగ్రెసు అత్యధిక స్థానాలను గెలుచుకున్నది. ఇందువల్ల ఇంతకాలంగా సిక్కింలో అధికారం చెలాయిస్తున్న అల్పసంఖ్యాక వర్గానికి గట్టి దెబ్బ తగిలింది. దీన్ని సహించలేకనే నూత్న రాజ్యాంగాన్ని నిరోధించడానికి ఈ వర్గం మొన్న ప్రయత్నం చేసింది. కాని, ఒకసారి ప్రజాస్వామిక సంస్కరణలు ప్రారంభమైన తర్వాత, పాతవ్యవస్థ పునరుద్ధరణను ప్రజలు మరి సహించరనే ఆశించవచ్చు.

సిక్కిం మన ఉత్తరపు సరిహద్దులో భౌగోళికంగా కీలక స్థానంలో వున్నందున, ఆ రాజ్యం శాంతి సౌభాగ్యాలతో పురోగమించడం ఇండియాకు ఎంతైనా అవసరం. ఇప్పుడు అక్కడ ప్రజాస్వామ్యం నెలకొనడం సంతసించదగినదే. కాని, ఈ నూతన వ్యవస్థ నిరంతరాయంగా, అభ్యుదయప్రదంగా కొనసాగాలి. ఇండియా అండదండలతో, ఆర్థిక, రాజకీయ సహాయంతో సిక్కిం మధ్యయుగాల నాటి పరిస్థితులనుంచి ఆధునికయుగంలో అడుగుపెట్టి పురోగమించగలదని ఆశించవచ్చు.

అణు పరీక్ష పట్ల కొన్ని దేశాల ద్వంద్వ వైఖరి

—ప్రధాని శ్రీమతి గాంధి విమర్శ

ముస్సోరీ, జూన్ 21— కొన్ని దేశాల ద్వంద్వ వైఖరివల్ల ప్రధాని శ్రీమతి గాంధి విస్మయం వ్యక్తంచేశారు. భారత దేశం తన మొదటి అణుపరీక్ష జరిపినప్పుడు ఎంతో విమర్శించిన కొన్ని దేశాలు ఇతర దేశాలు వాతావరణంలో అటువంటి పరీక్షలు జరిపినప్పుడు ఆ దేశాలు నోరుమెదపకుండా వున్నాయని ఆమె అన్నారు. ఇక్కడ విన్న ఒక ఉపన్యాసంలో ప్రసంగిస్తూ, అణు శక్తిని భారత దేశం శాంతియుత ప్రయోజనాలకోసం ఉపయోగిస్తుందని ఆమె పునరుద్ఘాటించారు. ఇతరులను బెదిరించాలని కాదు. లొంగదీయాలన్న ఉద్దేశం కాని ఇండియాకు లేదని కూడా ఆమె చెప్పారు.

దేశాభివృద్ధిని త్వరితగతిచేయడానికి సైన్స్, సాంకేతిక పరిజ్ఞానం పెంపుదలకు అణుశక్తిని ఉపయోగిస్తామని శ్రీమతి గాంధి చెప్పారు.

భారతదేశం శక్తివంతమైన దేశం కావడం కొన్ని దేశాలకు ఇష్టంలేదని ఆమె అన్నారు.

ఆ దేశాలు చేస్తున్న ప్రచారాన్ని ప్రస్తావించి, ఏ దేశంనుంచి భారత దేశం ఎన్నడు దిగుమతులు కోరలేదని, ఇతర దేశాలనుంచి స్వీకరించిందని చెప్పే బహుమతం వాస్తవానికి అణుబాంబులా ఇవ్వించేదని, అది తరిగి దెబ్బతీస్తుందని ప్రధాని వివరించారు.

దేశంలోని కొన్ని ప్రాంతాలలో జరుగుతున్న ఆందోళనలను పరోక్షంగా ప్రస్తావించి, ఆ ఆందోళనలు బాగా వున్నవారే నిత్యగొడుతున్నారని కాని, సామాన్య మానవుడు కాదని ఆమె చెప్పారు. అటువంటి ఆందోళనలకు ఎ మనుషులు పరిష్కారం కాకపోగా, మరింత తీవ్రమౌతాయన్నారు.

ఇండియాకు 10.2 కోట్ల డాలర్ల ఋణం

ప్రపంచబ్యాంకు పచటన

వాషింగటన్, జూన్ 20— ఇండియాలో రెండు అభివృద్ధి ప్రాజెక్టులకు 10.2 కోట్ల డాలర్ల ఋణం ఇస్తున్నట్లు ప్రపంచబ్యాంకు దాని అనుబంధ సంస్థ అయిన అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ నేడు ప్రకటించాయి.

ఇండియాలో ఎరువుల ఉత్పత్తి అభివృద్ధికి అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ అందుకోట్ల డాలర్లు ఇస్తుంది.

ప్రపంచ బ్యాంకు ఇచ్చే 5.2 కోట్ల ఋణం నందలి ఏటి పారుదల ప్రాజెక్టు అభివృద్ధికి వినియోగిస్తారు.

కొత్త అఖిల భారత పార్టీ

ఆగస్టు 15న ఢిల్లీలో ప్రథమ సదస్సు

తిరుపతి, జూన్ 21— ఏడు పార్టీల విలీనంతో ఏర్పాటుకాగల కొత్త అఖిలభారత పార్టీ ప్రథమ సదస్సు ఆగస్టు 15న ఢిల్లీలో జరుగుతుందని హ్యూమానిటేరియన్ క్రాంతికారీ ఉద్యమకారుడు దేవీలాల్ నేడిక్కడ ప్రకటించారు.

భారతీయ క్రాంతిదళ్, సంయుక్త సోషలిస్టు పార్టీ, స్వతంత్ర పార్టీ, ఉత్కళ కాంగ్రెసు మున్నగు పార్టీల ప్రతినిధులు కొత్త పార్టీ విధానం రూపొందించేందుకు ఈ నెల 29, 30 తేదీలలో సమావేశమవుతారని ఆయన చెప్పారు.

సమ్మె చేసిన రైల్వే పనివారికి క్షమాభిక్ష

మూకుమ్మడిగా ఇచ్చే ప్రశ్నే లేదని మంత్రి వివరణ

న్యూఢిల్లీ, జూన్ 20— ఇటీవల జరిగిన రైల్వే సమ్మెలో పాల్గొన్న వారందరికి మూకుమ్మడిగా "క్షమాభిక్ష" ఇచ్చే ప్రసక్తి లేదని రైల్వే మంత్రి శ్రీ ఎల్.ఎన్. మిశ్రా నేడు పార్లమెంటు సంప్రతింపుల సంఘం సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ, రైల్వే ఎన్నికల జాతీయ సమన్వయ సంఘం పేజతో వున్న సంఘంతో సంప్రతింపులు జరపబోమని అన్నారు.

అయితే గుర్తించిన సమస్యా విషయంలో సంప్రతింపులకు సంయుక్త సంప్రతింపుల సంఘం, శాఖా సంప్రతింపుల సంఘం వుండనే వున్నాయని అన్నారు.

మరొక సమస్యను గురించి జాతీయ సమ్మెం చేసిన హేతుబద్ధత దురదృష్టకరం, బాధ్యతా రహితమని మంత్రి అన్నారు.

రాష్ట్రంలో చలనచిత్ర పరిశ్రమ అభివృద్ధి

ప్రభుత్వం కృతనిశ్చయంతో వున్నదని ముఖ్యమంత్రి హామీ

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 21— రాష్ట్రంలో చలన చిత్ర పరిశ్రమ అభివృద్ధికి దానికి ప్రభుత్వపరంగా ఇతోధికంగా సహాయపడడానికి అవకాశమైతే చర్యలు కూడా వివరించవచ్చునని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నేడు హామీ ఇచ్చారు.

తెలుగుచిత్ర పరిశ్రమ రాష్ట్రంలో అభివృద్ధి చెందాలన్న దృఢసంకల్పం ప్రభుత్వానికి వున్నది. అందువల్లనే వారిని ఇక్కడ నిర్మించే చిత్రాలకుమాత్రమే వర్తించే 50 వేల నుంచి లక్ష రూపాయలకు పెంచడం జరిగిందని ముఖ్యమంత్రి అన్నారు.

ప్రభుత్వం ఏకాయి పరిధిలో వున్న పన్నుల మొత్తాలను విడుదల చేయడం జరిగింది. త్వరలో ఒక ఉత్సవం ఏర్పాటు చేసి, ఆ డబ్బు అందజేయడం జరుగుతుందని వర్తించే ఇవ్వడంలో ఏ మాత్రం జాప్యం జరగదని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.

గుంటూరు జిల్లాలో చౌక దుకాణాలు

గుంటూరు, జూన్ 20— వచ్చే నెలాఖరులోపు అన్ని గ్రామాలలో చౌక దుకాణాలను తెరవగలమని గుంటూరు జిల్లా కలెక్టరు శ్రీ కె. చంద్రయ్య నేడు ప్రకటించారు.

కంకణబద్ధుడ వద ఒక పత్రికలో మాట్లాడుతూ కలెక్టరు ఈ విషయం తెలిపారు.

నల్లొండ జిల్లా పాఠశాల ప్రతిభ

హైదరాబాద్, జూన్ 20— సర్వజనల్ రెసిడెన్షియల్ పాఠశాలలందు ఈ ఏడు పదవ తరగతి పరీక్షకు 60 మంది విద్యార్థులు హాజరుకాగా, వీరందరూ ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులయ్యారు.

విద్యామంత్రి శ్రీ ఎం.వి. కృష్ణారావు పరీక్షల నిర్వహణ గోష్ఠిలో ఈ విషయం తెలియజేశారు.

పదవతరగతి పరీక్షలో నూరు శాతం పాస్‌కావడం రాష్ట్రంలో పాఠశాలల రాష్ట్రంలో ఇదే మొదటిదని మంత్రి ప్రకటించారు.

ఆ పాఠశాల నల్గొండ జిల్లాలో వున్నది.

రాష్ట్ర రెసిడెన్షియల్ స్కూల్స్ సొసైటీ నడుపుతున్న మూడు వాటిలోనూ ఇదొకటి. మిగతా రెండు గుంటూరు జిల్లా కాకినాడలోను, రంగారెడ్డి అనంతపురం జిల్లా కొడిగెనహళ్లిలోను వున్నాయి. గ్రామీణ ప్రాంతాలలోని తెలివైన విద్యార్థులకు ప్రోత్సాహం కల్పించడం ఈ పాఠశాలల లక్ష్యం.

సిక్కిం రాజ్యాంగంబిల్లుకు చోగ్యాల్ అవరోధాలు

రాజధాని గాంగ్‌టక్‌లో ఉద్రిక్తత

గాంగ్‌టక్, జూన్ 20— సిక్కిం కు ప్రజాస్వామ్యవ్యవస్థను ప్రవేశపెడ్తూ కొత్త రాజ్యాంగం బిల్లును ఆటకాయించేందుకు చోగ్యాల్ చేసిన ప్రయత్నాల వలనంగా, రాజధాని గాంగ్‌టక్‌లో ఉద్రిక్తత ఏర్పడింది.

చోగ్యాల్ ప్రసంగంతో, రాజభవనం గార్డులు అసెంబ్లీకి చుట్టుముట్టి, సభ్యులు లోపలికి ప్రవేశించకుండా అడ్డుకొనాలని ప్రయత్నించారు. అసెంబ్లీలో సంప్రదాయంగా చేయవలసిన ప్రసంగానికి కూడా చోగ్యాల్ హాజరుకాలేదు.

అల్లర్లు వ్యవస్థీకరణకి, అసెంబ్లీ సభ్యులు వెళ్ళకుండా నిలిపివేయడానికి రాజభవనం గార్డులు రోజంతా పెక్కుసార్లు ప్రయత్నాలు చేస్తూనేవున్నారు. కొత్త ప్రజాస్వామ్య వ్యవస్థ నెలకొనాలని వాంఛిస్తున్న ప్రజలు పెక్కుమందిలో ఈ చర్యపట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తమైంది.

ప్రజలకు, కొద్దిపాటిగా వున్న చోగ్యాల్ మద్దతుదారులకు మధ్య సంఘర్షణలు జరగకుండా నివారించేందుకు కేంద్ర రిజర్వు పోలీసులను నిలిపివేశారు.

శాంతి, సామరస్యం నెలకొనవలసిన అవసరాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రదర్శించవలసిందిగా చోగ్యాల్‌ను, అసెంబ్లీ సభ్యులను ఇండియన్ పోలీసుల అధికారి అభ్యర్థించారు.

ఇలావుండగా, ఇటీవలి సిక్కిం కాంగ్రెసు సభ్యులు, కొత్త వ్యవస్థలో చోగ్యాల్‌కు ఎటువంటి పాత్ర ఉండరాదని కోరుతూ నిరాహారదీక్ష ప్రారంభించారు.

భారత ప్రభుత్వం ప్రతిపాదించిన రాజ్యాంగ సలహాదారు రూపొందించిన ముసాయిదాను, 31 మంది సభ్యులుగల సిక్కిం కాంగ్రెసు ఎకగ్రీవంగా ఇటీవలే ఆమోదించింది. అసెంబ్లీలో మొత్తం సభ్యుల సంఖ్య 32.

సదరు బిల్లు పదంతులు వ్యాపించాయి. ఇందు అసెంబ్లీ సభ్యులు కనీసం ఒక పోరాటంతో వారిని ఎవరో దాని పేరు దేవి వదంతి బయలుదేరింది.

అలాగే, అడారి వ్యక్తి ఒకడు అసెంబ్లీని ప్రేల్చివేయాలనని బోంబు చేయడంతో సభ్యులు అసెంబ్లీని ఖాళీగా గారిందారు. కాని ఎవ్వ ప్రేలుడు వస్తువు లభించలేదు.

సిక్కిం రాజ్యాంగం ఆమోదం

గాంగ్‌టక్, జూన్ 20— కొత్త రాజ్యాంగాన్ని సిక్కిం అసెంబ్లీ అత్యధిక మెజారిటీతో నేడు ఆమోదించింది. దీని ప్రకారం చోగ్యాల్ నామమాత్రపు రాజ్యాధినేతగా వుంటాడు.

భారత రాజ్యాంగ సంబంధిత సిక్కింప్రజలకు ప్రాథమికత్వం కల్పించే 30 (వి) నిబంధనను సార్వత్రికంగా త్వరగా అమలు జరపాలని కోరుతూ అసెంబ్లీ మరొక తీర్మానం ఆమోదించింది.

కొత్త రాజ్యాంగం ప్రకారం రాజ్యవ్యవస్థ అధికారం ప్రజలకు, అసెంబ్లీ, మంత్రిమండలికి మాత్రం వుంటుంది.

రాజ్యాంగంలో మొత్తం 94వ నిబంధన, సిక్కింలో రాజ్యాంగయుత ప్రజాస్వామ్యం ఏర్పాటుకు కాక, ఇండియాలో పార్లమెంటు సంబంధాలకు మార్గాన్ని సుగమం చేసేవన్నది.

అక్రమ సిల్వదారులకు కఠిన శిక్ష

త్వరలోనే రాష్ట్రపతిచే ఆర్డినెన్స్ జారీ

న్యూఢిల్లీ, జూన్ 20— అక్రమవిల్లందు హార్వెస్టింగ్ చేసేవారికి కఠినంగా శిక్షించేందుకు వీలుగా, ఉత్పన్నపరచ వనుల ఉత్పత్తిని పరిరక్షించే అర్డినెన్సును రాష్ట్రపతి త్వరలో జారీచేయవచ్చు.

సవరణ బిల్లును కేంద్ర మంత్రిమండలి నేడిక్కడ సమావేశంలో ఆమోదించింది. ఆలాగే జులై మూడవ వారంలో మాత్రమే పార్లమెంటు సమావేశం కావస్తుండడం, ఆర్డినెన్సు జారీచేయాలని మంత్రిమండలి అభిప్రాయపడింది.

సవరణ చట్టంగా మారింది. తొలిసారిగా నేరం చేసినప్పటికీ, ఎదేళ్ళవరకు జైలుశిక్షకు అవకాశముంటుంది. అంతేకాక, అప్పుచేసిన ఆస్తి అదాలతులనుంచి వదలకుండా స్వాధీనం చేసుకుంటారు.

ప్రభుత్వానికి ఎంత నష్టమూ కలుగుతుంది, ఏ కోర్టుకూడా ఈ వ్యవహారంలో జోక్యం ఉండకుండా నిలుపుదల ఏర్పాటు చేస్తున్నారు.

అయిదవ ప్రణాళికా కాలంలో పునరావాసకల్పన కార్యక్రమం

గురుతర బాధ్యతతో కూడినదని హైదరాబాద్‌లో కేంద్రమంత్రి ఖాడిల్కర్ వెల్లడి

హైదరాబాద్, జూన్ 21— అయిదవ పంచవర్ష ప్రణాళికా కాలంలో కాంటికీలు పునరావాస కల్పనకు సంబంధించి దేశం ముందున్న బాధ్యత చిన్నది కాదని కేంద్ర పునరావాసశాఖామంత్రి శ్రీ ఆర్ కె ఖాడిల్కర్ నేడిక్కడ చెప్పారు. ఆ ప్రణాళికాకాలంలో 94 వేల మందికిపైగా పునరావాసం కల్పించవలసి వుందని ఆయన చెప్పారు.

దక్షిణాది రాష్ట్రాలకు చెందిన పునరావాస కాంక్షి కమిషనర్లు, కార్యదర్శుల సమావేశానికి ప్రారంభోత్సవం చేస్తూ శ్రీ ఖాడిల్కర్ ఈ విషయం వెల్లడించారు. క్షేమమార్గాన్ని ఆర్థిక పరిస్థితి, వనరుల కొరతవల్ల గడంలో కంటే ఈ బాధ్యత మరింత కష్టమౌతుందని ఆయన అన్నారు.

అయిదవ ప్రణాళికా కాలానికి పునరావాస కల్పనకు 28.50 కోట్ల రూపాయలు కేటాయించినట్లు మంత్రి తెలియజేశారు.

అయిదవ ప్రణాళికా కాలంలో తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు వరుసగా మూడు అయిదు వేలమంది. 1980 నుంచి బ్యాంకు కాంటికీకి కుటుంబాలు చొరవ ఎక్కువ అయినట్లు తెలిపారు.

లోగడ వచ్చిన బ్యాంకు కాంటికీలకు చిన్న వ్యాపారస్తులు, దుకాణదారులు అయినందున వారికి పునరావాసం కల్పించడం కష్టతరం అయింది. ఈ ప్రణాళికా కాలంలో వచ్చేవారు వ్యవసాయదారులు, వారికి భూమి చూపించడంగాని, వ్యవసాయేతర వృత్తులలో పునరావాసం కల్పించే విషయంగాని ఆలోచించాలని శ్రీ ఖాడిల్కర్ తెలియజేశారు.

రాష్ట్రానికి 1.33 లక్షల టన్నుల ఎరువులు

—కేటాయింపుకు కేంద్రం హామీ

న్యూఢిల్లీ, జూన్ 20— రాష్ట్రంలో 1974-75 లో పదవ ప్రణాళిక కాలపు సంవత్సరం కింద రాష్ట్రంలో వ్యవసాయ ఉత్పత్తులను పెంచడానికి అవసరమైనంత మేర వ్యూహం గురించి కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ వక్రుద్దీన్ అలీ అహమ్మద్ రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి శ్రీ వి. కృష్ణమూర్తి నాయుడుతో చర్చించారు.

కేంద్రం కోటా కింద మూడు లక్షల టన్నుల నియ్యాన్ని సమకూర్చేందుకు ఆంధ్రప్రదేశ్‌కు హెచ్చుగా ఎరువులను కేటాయించాలని శ్రీ నాయుడు గట్టిగా కోరారు.

మూడు లక్షల టన్నుల నియ్యాన్ని సరఫరాలో వచ్చలు చేసినందుకు రాష్ట్రానికి 1.33 లక్షల టన్నుల నైట్రోజన్ ఎరువుల కేటాయింపుకు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ వక్రుద్దీన్ అలీ అహమ్మద్ హామీ ఇచ్చారు.

కడపటి మే 31 వ తేదీకి ముందు కేటాయించిన ఎరువుల కోటాను నాత్ర రేటుకు వచ్చలు చేయడానికి శ్రీ వక్రుద్దీన్ అంగీకరించారు.

నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు, పూర్తి కాకుండావున్న ఇరిగేషన్ ప్రాజెక్టులకు అదనపు నిధులను సమకూర్చాలని శ్రీ నాయుడు కోరారు.

రాష్ట్రంలో హెచ్చు దిగుబడి జొన్నపంట

ప్రవేశపెట్టాలని కేంద్ర వ్యవసాయ మంత్రి సూచన

న్యూఢిల్లీ, జూన్ 21— ఆంధ్రప్రదేశ్‌లో మరుక అహారధాన్యాల కొరత నివారణకు హెచ్చు దిగుబడినిచ్చే జొన్న పంటను ప్రవేశపెట్టాలని కేంద్ర వ్యవసాయశాఖ మంత్రితో రాష్ట్రాల ఆహార శాఖ మంత్రుల సమావేశంలో మాట్లాడడం జరిగింది.

వ్యవసాయ ఉత్పత్తుల పెంపుదలకు కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి వివిధ రాష్ట్రాలతో సంప్రతింపులు ప్రారంభించారు.

ఇన్న జరిగిన సమావేశానికి కేంద్ర పరిశ్రమల శాఖామంత్రి శ్రీ డి. సి. రాగ్, పెట్రోలియం, కెమికల్స్ శాఖ సేట్ మంత్రి శ్రీ పాపాలాల్, వ్యవసాయ శాఖ సేట్ మంత్రులు శ్రీ షిండే, శ్రీ డి పి మౌర్యాలు హాజరయ్యారు. కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ వక్రుద్దీన్ అలీ అహమ్మద్ తర్వాత ప్రారంభించారు.

మొత్తం వ్యవసాయం విషయంలో హైదరాబాద్ పరిశోధనా కేంద్రం పరిశోధనలను గరిష్ఠ పరిమితిలో వినియోగించుకోవాలని ఆంధ్రప్రదేశ్ ప్రతినిధికి సూచించడం జరిగింది.

రాష్ట్రంలో మెరుగైన విత్తనాల ఉత్పత్తి పంపిణీ ఇంకా అభివృద్ధి పంథా ప్రతిపాదికపై పంపిణీ ఏర్పాటు చేయాలని మాత్రం సూచించడం జరిగింది.

సోనెగింజల పంటను, ముఖ్యంగా ఆముదం, పొద్దుతిరుగుడు పువ్వు పంటను మరింత హెచ్చుగా పండించే అవకాశాలు ఆంధ్రప్రదేశ్‌లో వున్నట్లు సూచించారు.

పంటల నేటి తదుపరిలో విస్తరణల వలన తీసుకొని ఎరువులను పొదుపుగావాడే విషయం రాష్ట్ర ప్రభుత్వం పరిశీలించాలని కోరారు.

కర్నూలు డిగ్రీ విద్యార్థులచే పరీక్షల బహిష్కరణ

కర్నూలు, జూన్ 22— స్థానిక ఉస్మానియా కాలేజీలో బి. కాం., బి. ఎస్. పరీక్షలకు హాజరవుతున్న వారిలో సగంమంది విద్యార్థులు. ఉపన్యాసాలు కాని కొటాకొనడానికి అధికారులు అనుమతించనందుకు నిరసనగా వారు హాజరుకాలేదు.

అధికారి విద్యార్థులందరూ, కాని చేయు కళ్ళాలని కోరుతూ పరీక్ష హాలులోకి వెళ్ళలేదు. అందుకే అధికారులు ఆ కోర్కెను తిరస్కరించి, పరీక్ష హాలులోకి ప్రవేశించిన అగాయితు మూడు గంటల వ్యవధిని యివ్వడం జరుగుతుందని హామీ యిచ్చి, విద్యార్థులను పరీక్షలు వ్రాయవలసిందిగా అధికారులు కోరారు. అధికారులు యిచ్చిన ఈ హామీ అనంతరం, సగంమంది విద్యార్థులు పరీక్ష వ్రాశారు. అయితే మిగతావారు గైర్హాజరయ్యారు.

సర్దుబాటులో ఏ పేరాలు అమలులో వున్నాయి.

అయిదవ ప్రణాళికా కాలంలో పునరావాసకల్పన కార్యక్రమం

గురుతర బాధ్యతతో కూడినదని హైదరాబాద్‌లో కేంద్రమంత్రి ఖాడిల్కర్ వెల్లడి

హైదరాబాద్, జూన్ 21— అయిదవ పంచవర్ష ప్రణాళికా కాలంలో కాంటికీకుల పునరావాస కల్పనకు సంబంధించి దేశం ముందున్న బాధ్యత చిన్నది కాదని కేంద్ర పునరావాసశాఖామంత్రి శ్రీ ఆర్ కె ఖాడిల్కర్ నేడిక్కడ చెప్పారు. ఆ ప్రణాళికాకాలంలో 94 వేల మందికిపైగా పునరావాసం కల్పించవలసి వుందని ఆయన చెప్పారు.

దక్షిణాది రాష్ట్రాలకు చెందిన పునరావాస కాంక్షి కమిషనర్లు, కార్యదర్శుల సమావేశానికి ప్రారంభోత్సవం చేస్తూ శ్రీ ఖాడిల్కర్ ఈ విషయం చెప్పారు. క్షేమమార్గాన్ని ఆర్థిక పరిస్థితి, వనరుల కొరతవల్ల గడంలో కంటే ఈ బాధ్యత మరింత కష్టమౌతుందని ఆయన అన్నారు.

అయిదవ ప్రణాళికా కాలానికి పునరావాస కల్పనకు 28.50 కోట్ల రూపాయలు కేటాయించినట్లు మంత్రి తెలియజేశారు.

అయిదవ ప్రణాళికా కాలంలో తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు వరుసగా మూడు అయిదు వేలమంది. 1980 నుంచి బ్యాంకు కాంటికీకి కుటుంబాలు చొరవ ఎక్కువ అయినట్లు తెలిపారు.

లోగడ వచ్చిన బ్యాంకు కాంటికీలకు చిన్న వ్యాపారస్తులు, దుకాణదారులు అయినందున వారికి పునరావాసం కల్పించడం కష్టతరం అయింది. ఈ ప్రణాళికా కాలంలో వచ్చేవారు వ్యవసాయదారులు, వారికి భూమి చూపించడంగాని, వ్యవసాయేతర వృత్తులలో పునరావాసం కల్పించే విషయంగాని ఆలోచించాలని శ్రీ ఖాడిల్కర్ తెలియజేశారు

బడ్జెట్‌లోటు భర్తీకి కొత్త పన్నులు త్వరలో విధించే సూచన

(1 వ పేజీ తరువాయి)

కంటే ఈ కేంద్ర ప్రత్యేక సహాయానికి కోడు రాష్ట్ర ప్రణాళిక వ్యయం రు. 132 31 కోట్ల మంచి రు. 132 73 కోట్లకు పెరిగింది.

అదనపు కేటాయింపులు - తెలంగాణా ప్రత్యేక అభివృద్ధి కార్యక్రమాలకు 2.33 కోట్లు, రాయలసీమ ప్రత్యేక అభివృద్ధి కార్యక్రమాలకు రు. 1 38 కోట్లు, కొత్తగా ఆంధ్ర ప్రత్యేక అభివృద్ధి కార్యక్రమాలకు రూ. 6 లక్షలు, ఇన్పుటు తెలంగాణా ప్రత్యేక అభివృద్ధి కార్యక్రమాల కేటాయింపుకు కలుపుకుంటే ప్రణాళికా కాలంలో కేంద్రం సమకూర్చిన ప్రత్యేక సహాయం చేకూర్చుతున్నట్లే.

నీటి సాగు

(అ) పోలవరం ప్రాజెక్టు ప్రణాళిక కేటాయింపు రూ. 14 కోట్లు, దిగువ మానేరు అనకట్టకు మరొక రూ. 50 లక్షల మొత్తం కేటాయించబడింది

(ఆ) "ఓటర్ అన్ అకౌంట్" బడ్జెట్‌లో కిశాంసాగర్ ప్రాజెక్టు ప్రణాళిక కేటాయింపు రూ 60 లక్షలు ఈ మొత్తాన్ని రూ. 90 లక్షలకు పెంచాలని ప్రతిపాదించబడింది

పరిశ్రమలు

పారిశ్రామిక అభివృద్ధి ప్రాంతాలకు మూడు కేంద్రాలు పెంచడానికి పరిశీలనకు గాను, పరిశ్రమల విస్తరణకు అదనంగా రూ. 30 లక్షలు చేర్చబడ్డాయి.

తత్ఫలితంగా, ప్రణాళిక వ్యయంలో నికర పెరుగుదల రూ. 4 341 కోట్లు మేరకు ఉంటుంది

1974-75 వార్షిక ప్రణాళిక ముఖ్యాంశాల గురించి "ఓటర్ అన్ అకౌంట్ బడ్జెట్ ప్రసంగంలో ఆర్థిక మంత్రి సూచించారు. ప్రస్తుత సంవత్సరం రాష్ట్ర ప్రణాళిక వ్యయం రూ. 132 73 కోటు, అంటే 1973-74 రూ. 81 28 కోట్ల వ్యయం కన్నా బాగా ఎక్కువ. అయినప్పటికీ నీటి పారుదల, విద్యుత్ శక్తి రంగాల్లో కొరదల కార్యక్రమాల వాస్తవిక దృష్ట్యా, ఈ అదనపు కేటాయింపులో కూడా 60 శాతం కన్నా ఎక్కువే ఈ రెండు రంగాలకు కేటాయించవలసివుంది. ఇలా చూసినా కూడా, వాగ్దానపూర్వకు ప్రాజెక్టులకు ప్రణాళికలో పద్దులు చేసుకోగలిగిన మొత్తం రు. 5 కోటు మాత్రమే. ప్రణాళికా పరిధిలో కాకుండా రు 10 కోట్ల కేంద్ర సహాయాన్ని అదనంగా సమకూర్చడానికి ప్రణాళికా సమితి ప్రతిపాదించింది. ఇంతకుముందు చిన్న పట్టు, దిగువ మానేరు అనకట్ట నిమిత్తి పోతంపాడు కేటాయింపుకు రూ 50 లక్షలు చేర్చబడింది

విద్యుత్ శక్తి రంగంలో దిగువ పీలేరు, మూసీనదిపై కొత్తగూడెంలాంటి ఎన్ని జరుగుతున్న ప్రాజెక్టుల పట్ల పరిశీలనకు శ్రీశైలం ప్రాజెక్టుపై నమ్మకాన్ని హెచ్చు చేయడానికిగాను తగిన కేటాయింపు చేయబడింది విజయవాడ థర్మల్ కేంద్రాన్ని గురించిన ఎన్ని ప్రశ్నలు సంతృప్తినిచ్చ. తెలంగాణా ప్రత్యేక అభివృద్ధి నిధులనుంచి వినియోగం కాని మొత్తంనుంచి రూ. 44 లక్షలు రాయలసీమ ప్రత్యేక అభివృద్ధి నిధులనుంచి రూ. 115 లక్షలు గ్రామీణ విద్యుదీకరణ ఎత్తకాలకై కేటాయించబడినవి

రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనే ముఖ్యంగా వెనుకబడిన ప్రాంతంలో పత్తర పరచడానికి చేస్తున్న ప్రయత్నాలు "ఓటర్ అన్ అకౌంట్ బడ్జెట్" నూచించబడినాయి. ఈ సంవత్సరంలో చేస్తుకోవలసిన విషయాలు రెండు వున్నాయి. రాష్ట్రంలో వివిధ ప్రాంతాలకు పారిశ్రామికరంగా వెనుకబడినవి ప్రతిపాదనలు ఒక విషయం ఈ ప్రాంతాలకు పన్ను రాయితీలు అందజేయగలవు. ఇక రెండవ విషయం ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్‌ను నెలకొల్పడం. ఈ రెండు కార్యక్రమాలు కాక, ఆర్థిక, పారిశ్రామిక విషయాలలో నెలకొన్నవి పన్ను రాయితీలనిచ్చ అవసరాన్ని గురించి మరొక ప్రతిపాదన ఆలోచనలోనుంది. ప్రభుత్వానికి అవసరమైన, వాస్తవత పున్న పథకాలు రూపొందించడం, ఎలక్ట్రానిక్స్ రంగంలోను పున్న వివిధ పథకాల అభివృద్ధిని, ప్రగతిని పరిశీలించేందుకు ఈ సోమవారం ఉపయోగపడుతుంది అందుకని "ఓటర్ అన్ అకౌంట్ బడ్జెట్" ఎంతో ప్రాధాన్యత కలిగి వుంది. ఈ బడ్జెట్ రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు సంబంధించిన ప్రతిపాదనలు ఇవ్వడం జరిగింది. ప్రభుత్వ సంస్థలలో, ప్రభుత్వానికి పూచీపున్న ఇతర సంస్థలలో విధానాల గురించి. పూర్తి గురించి ఈ వ్యవస్థ ప్రభుత్వానికి సంబంధిస్తుంది. నీటి నిర్వహణకు మార్గం చూపిస్తూ వుంటుంది

నీటిసాగు అభివృద్ధి సంస్థ

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నీటి సాగు అభివృద్ధి కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయటానికి ప్రభుత్వం నిర్ణయించింది. ఆమోదించిన పెట్టుబడి బాటా ధనం రూ. 10 కోట్లు రాష్ట్రంలో అందుబాటులోవున్న నీటి వనరుల వినియోగానికి, ఇంకా వినియోగంలోకి రావలసిన నీటివన్నీ పరిశీలనకు అనుకూలం సంబంధించిన పథకాలను ఈ సంస్థ నిర్వహిస్తుంది. నీటి సాగుకై నీటి వనరుల అభివృద్ధికిగాను సమీకృత ఎత్తకాల పథకాలను వగైరా పనులను కూడా ఈ సంస్థ చేపడుతుంది ముందుగా ఈ సంస్థ చేపట్టే పని—రాష్ట్రంలోని భూభాగాల సర్వేను తిప్ ఇరిగేషన్, సంపింగ్ ఎత్తకాలను రూపొందించటం.

బలహీనవర్గాల సంక్షేమం

ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డు కులాల ఆర్థిక వ్యవస్థ అభివృద్ధిపైన వెనుకబడ్డ వర్గాల సంక్షేమానికిగాను ఒక కార్పొరేషన్‌ను నెలకొల్పాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు "ఓటర్ అన్ అకౌంట్" బడ్జెట్ సందర్భంలో ప్రతిపాదించటం జరిగింది. రూ. 5 కోట్ల అనామతు చేయబడిన పెట్టుబడి బాటా ధనంతో ఈ సంస్థ ఏర్పాటు చేయబడింది. వ్యవసాయం, పశుపోషణ, చిన్నతరహా గ్రామీణ, కుటీర-పరిశ్రమలు ఈ రంగాల్లో కూలీలకు పేర్కొన్న వెనుకబడిన వర్గాల వారి సంక్షేమానికిగాను వివిధ కార్యక్రమాలను ఈ సంస్థ నిర్వహిస్తుంది. ఈ సంస్థలో ఈ ఏడాది ప్రభుత్వపు పెట్టుబడి బాటా ధనంకింద రు. 25 లక్షల మొత్తం కేటాయించబడింది.

ఉద్యోగ పథకాలు

గత సంవత్సరం ప్రతిపాదించిన 5 లక్షల ఉద్యోగాల కార్యక్రమం గొప్ప పద్దులకు తెలుసు. ఈ కార్యక్రమంలో మూడు ముఖ్యాంశాలు వున్నాయి—శిక్షణ; వ్యయం ఉపాధి; ఉద్యోగాలకు ప్రోత్సాహ పథకాలు. కేంద్ర ప్రభుత్వ సహాయంతో పైపెంథిర్డ్ స్టాఫ్ పథకాలను వెంటనే అమలు జరుపుతున్నాం. కాని, వ్యయం ఉపాధి పథకాలు విషయంలో, ఎంతకొన్న వ్యక్తులకు ఉపాధి కల్పించడంలో సంవత్సరంలో బ్యాంకులు వ్యాపకంతో ఇంకా వ్యవహారం జరగవలసి వుంది. అట్టి పథకాలకు ఉద్దేశించబడిన మొత్తాలను అందుకు సంబంధించిన కార్పొరేషన్ లకు ఇవ్వడం జరిగింది. అయితే, వివిధ దరఖాస్తులను సమీకరించే కార్యక్రమం ఇప్పుడే మొదలుగా సాగుతోంది. కేంద్ర ప్రభుత్వం కేటాయించిన రు. 4.17 కోటు మొత్తం 1973-74 లో వివిధ పథకాలకు సమకూర్చబడింది. ప్రస్తుత సంవత్సరం ఉద్యోగాల ప్రోత్సాహ కార్యక్రమం ద్వారా స్వయం ఉత్పాదక ఉద్యోగ పథకాలకు ప్రాధాన్యం చూపాలని కేంద్ర ప్రభుత్వం నిశ్చయించింది ఇందుకై మన రాష్ట్రానికి కేటాయింపు రు. 1.85 కోటు.

1974-75 బడ్జెట్టు

ప్రణాళికేతరరంగంలో కొన్ని మార్పులు వలన, రాష్ట్ర ప్రణాళిక వ్యయాన్ని పెంచడంవలన, అంతవలో, కొద్దిపాటి శేషం లేర్పడినవి. "ఓటర్ అన్ అకౌంట్" బడ్జెట్ సంబంధంలో ప్రతిపాదించటం జరిగింది. రూ. 5 కోటు అనామతు చేయగా దీనిని ఉపయోగించి ఇందులో మన రాష్ట్రానికి కేటాయింపు రు. 1.85 కోటు.

1974-75 బడ్జెట్టు

ప్రణాళికేతరరంగంలో కొన్ని మార్పులు వలన, రాష్ట్ర ప్రణాళిక వ్యయాన్ని పెంచడంవలన, అంతవలో, కొద్దిపాటి శేషం లేర్పడినవి. "ఓటర్ అన్ అకౌంట్" బడ్జెట్ రెవిన్యూ వసూళ్ళు రు. 441 70 కోటు. అయితే, ఇప్పుడీ మొత్తంలో వసూలు రు 1.00 కోటు కన్నా తగ్గుదల కనపడుతోంది ఇందుకు ప్రధాన కారణాలు—ఎక్సైజు, స్టాంపు ఎత్తివేయడం, పాడి పరిశ్రమ యూనిట్లను ప్రభుత్వ అక్కౌంటుకు మరి ఆంధ్రప్రదేశ్ పాడి పరిశ్రమాభివృద్ధి కార్పొరేషన్‌కు తరలించడం. అయితే ఇదే కారణంమూలంగా రెవిన్యూ ఖర్చులో అందుకనుగుణంగా తగ్గుదల కూడా వుంది. "ఓటర్ అన్ అకౌంట్" బడ్జెట్‌లో రెవిన్యూ ఖర్చు రూ 434 08 కోట్లు ఇవ్వడం జరిగింది. 427 61 కోట్లు రెవిన్యూ మిగులు అంచనా ఇవ్వడం జరిగింది. 14 09 కోట్లు, రెవిన్యూ కాకుండా ఇవ్వడం జరిగింది. 7.76 కోట్లు పెరిగింది. ఇందుకు ముఖ్యకారణం—ప్రణాళిక వ్యయాన్ని పెంచడం (రు. 3.25 కోట్లు ఆంధ్రప్రదేశ్ పాడిపరిశ్రమ అభివృద్ధి సంస్థకు నిర్వహణకు పెట్టుబడి బదాన్ని సమకూర్చడం రు. 1 50 కోట్లు; జీవిత బీమా సంస్థ సహాయం పొందే గృహ నిర్మాణపు పథకానికి పెట్టుబడి ఎత్తకాలకు రాష్ట్రబడ్జెట్‌లో కేటాయించడం (రు. 1 42 కోట్లు) రు. వ్యవసాయేతర ఉత్పత్తి ఎగుమతి—ఇంకొక రు 3 22 కోట్లు తగ్గుదల. మొత్తం తగ్గుదల రు. 17 20 కోట్లు సాధారణ 20 42 కోట్లు ఉంటుంది

ఈ తగ్గుదలను భర్తీచేసే విధానాల గురించి ఇదివరలో ఆర్థికమంత్రి తన ప్రసంగంలో ఇలా సూచించారు—(1 వసూళ్ళ యంత్రాంగాన్ని పటిష్టంచేయడం ద్వారా ఇతాయిలను ఇస్తుంది మొత్తం క్రింద రెవిన్యూ వసూళ్ళ పెంపొందించే చేయడం (2) ఇంకొక్కవ కేంద్ర సహాయం. (3) అదనపు వనరుల సమీకరణ ఇతాయిలతో సహా రెవిన్యూ వసూళ్ళ పెంపొందించడం కాకుండా తీసుకున్న తక్కువ ఫలితాలు ప్రోత్సాహకరంగా వున్నాయి.

రాష్ట్ర ప్రణాళిక సంవత్సరంలో ఇంకొక్కవ కేంద్ర సహాయం లభించాలన్న విషయం అనుసరిస్తే ప్రణాళిక తుది నిర్ధారణతో ముడిపడి వుంది ప్రస్తుతానికి మన ప్రణాళికకు లభించబడుతున్న కేంద్ర సహాయం 1973-74 వార్షిక ప్రణాళికకు మెట్టో అనుకున్న మొత్తంకన్నా కూడా తక్కువే. అయినప్పటికీ ప్రణాళిక ప్రారంభం తగువిధంగా వుండాలంటే, కేంద్ర సహాయాన్ని తగినంతగా అదిక్రమం చేయాలి.

ఈ సందర్భంలో వనరుల సమీకరణకు గాను 1974 జనవరి నుంచి కొన్ని తర్కాలు ప్రారంభించాం.

విద్యార్థులలో అశాంతికి ఆర్థిక సాంఘిక సమస్యలు కారణం

—పరిశీలన సంఘం నివేదికలో వెల్లడి

విజయవాడ, జూన్ 21— విద్యార్థులలో అశాంతికి ప్రత్యేకంగా విద్యా వ్యవస్థకు సంబంధించినది మాత్రమే కాకుండా, నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, అవినీతి, కొరత వంటి ఎలా ఆర్థిక, సాంఘిక పరిస్థితులు కూడా కారణమని, విద్యార్థులలో అశాంతికి కారణాల పరిశీలనకు నియమించిన కమిటీ నివేదికలో తెలియజేశారు.

యువకుల ఉత్సాహాన్ని ప్రజా జీవితం మెరుగుపరచడానికి ఉద్దేశించిన ప్రజా ఉద్యమాలలోకి మళ్ళించాలని శ్రీ జానీలాల్ గోపాలకృష్ణయ్య నాయకత్వాన వున్న ఆ కమిటీ సూచించింది.

అవసరమైనప్పుడు విద్యాసంస్థలకు కొద్ది కాలంవాటు సెలవు యివ్వడం కూడా అవసరమే. అవినీతి విద్యుత్తులు, నిత్యావసర వస్తువుల వంటి ఉద్యమాలకు మళ్ళించాలని కూడా కమిటీ సూచించింది

ఆ నివేదికను శ్రీ గోపాల కృష్ణయ్య నిన్న వైస్-చాన్సలరీ శ్రీ ఎల్. బుల్లయ్యకు లాంఛనంగా సమర్పించారు.

కొలుదారి తట్టాలు అనుమతులు పొందడానికి యువతీ యువకుల బృందాలను గ్రామాలకు పంపించాలని కూడా కమిటీ సూచించింది.

ఆ కమిటీ విద్యార్థులను, యాజమాన్యాన్ని పేరెంట్సును, పరిపాలకులను, అధ్యాపకులను ఇంటర్వ్యూచేసింది.

సర్వేను పరిశీలిస్తే, తగినంతగా వేతనాలు లేకపోవడం, పక్షపాతం చెల్లింపకపోవడంవల్ల అధ్యాపకులలో అసంతృప్తి వుందని, వాటినికూడా తొలగించాలని కమిటీ సూచించింది.

ఉపాధ్యాయులు ట్యూషన్లు చెప్పడం పూర్తిగా నిషేధించడం, కళాశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచుకో నిషేధించడం, పరీక్షా ఫీజులు తగ్గించడం అవసరమని కమిటీ సూచించింది.

తల్లిదండ్రులు కూడా తమ బాధ్యతలను గుర్తించాలని కమిటీ కోరింది

కమిటీలో డాక్టరు కె వీరయ్య, శ్రీ పి. జగదీశ్వరరావు, శ్రీ కె శ్రీనివాసరావు, ప్రొఫెసర్ కె. వి. శివయ్య ఇతర సభ్యులు. ఈ కమిటీ 1973 డిసెంబరులో మొదట ఎర్పాటు చేశారు తరువాత ప్రస్తుత చైర్మన్ నాయకత్వాన జులైలో పునర్నిర్మాణం చేశారు

నెల్లూరులో 200 ఇళ్ళు దగ్ధం: బాలుని దుర్మరణం

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి)

నెల్లూరు జూన్ 21— నిన్న ఉదయం ఇక్కడి పట్టణం మధ్యభాగంలోవున్న కొంత మిట్టలి 200పూరిళ్ళు పెంకుటిళ్ళు మేడిలు దగ్ధమయాయి

పశ్చిమ మోటార్ వర్క్సులో మెకానిక్‌గా పనిచేస్తున్న బాబ్జి తమాయకు కర్మీకమంటలలో అనిపోయాడు. అతని వయస్సు అయిదు సంవత్సరాలు

మొగుసు నల్లుడు పెద్దవాళ్ళు ఇద్దరు పిల్లలు కనిపించకపోవడం లేదు

పనిపట్టి గాలులు వీచడంతో పట్టణంలో తూర్పు ప్రాంతమంతా అగ్నిప్రమాదానికి గురియై నూతనపట్టణ కానివ్వాయి. మంటలు లేవగానే పెద్దలు పోలీసు అక్కడికి వెళ్ళి ఆ ప్రాంతంలో దొంగతనాలు జరగకుండా గస్తీ పున్నారు.

మంటలు ఆర్పడంలో బాధపడ్డవి పది పేలు మంది విద్యుత్తు పట్టణంలో ఏడు బాలకోపోవడంవల్ల మంటలు అదుపులో కి రాలేదు

ఇవి వాహనాలు నడపడానికి వీలేకుండా, డీజెల్ లేదు అగ్నిమాపక దళాల అధికారులు తెలియజేశారు.

మొత్తం 200 ఇళ్ళు కాలిపోతున్నా ఒకే ఒక అగ్నిమాపక యంత్రం వచ్చింది. అందులో నైనా నీరు లేదు అందుకోసమే కి రాగానే వైర్ ఇంజన్ నీరు నింపుకొనడం ప్రారంభించింది

దగ్ధమవుతున్న ఇళ్ళలో మంగళూరు పెంకులుగల గృహాలు కూడా వున్నాయి మంటలకు పెంకులు ఉపకాయులుగా ప్రతి ఇతర ప్రాంతాలవరకు వివరిస్తున్నాయి

నిన్న రాత్రి ఒంటిగంట వరకు కూడా మంటలు మహోగ్రంగా వ్యాపిస్తున్నాయి

నాగార్జున సాగర్ క్రింద జులై 15 నుంచి నీరు

గుంటూరు జూన్ 21— గుంటూరు జిల్లాలో వాడుకున్నారు వారాలువారి ప్రాజెక్టు నుంచి జులై 15 న నీరు వదులుతారు. ఏటి పాయలో మెట్ట వ్యవసాయం చేయుటకు నీరు ఆగస్టు 16 నుంచి వదులుతారు. బుధవారం వి.వి.కె. వద్ద వ్యవసాయం మార్చి 15 వరకు నీటి పొదుపుకు పూనుకుంది.

ఇలా పత్రికలకు శ్రీ కె ఆంధ్రయ్య విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు

ఇదివరకు రిజర్వాయరు క్రింద ఉన్న పంటకు ఈ నెల 15 నుంచే నీరు వదిలి నట్లు కలెక్టరు చెప్పారు

ఆధునిక పద్ధతులు అవలంబించి రైతు కలెక్టరు హెచ్చరిస్తూ, ఇందువల్ల పెట్టుబడిన అదనపు లాభాలకు గురికావలసి వస్తుందని హెచ్చరించారు.

విల్సన్ ప్రభుత్వానికి మరొక పోటు

లండన్, జూన్ 21— హౌస్ ఆఫ్ కామన్స్ లో ఆర్థిక బిల్లు ప్రభుత్వం ప్రవేశపెట్టిన సందర్భంలో విల్సన్ ప్రభుత్వానికి ఓటు 21 ఓట్ల తేడాతో ఓడిపోయింది

ఆకాశవాణి

అదివారం, జూన్ 23

విజయవాడ

ఉ॥ 7.00 "చిట్టిపాపలు"-రేడియో రూపకం 8.10 పిల్లల పాటలు. ఉ॥ 11.45 కర్నాటక 1.20 సంగీతం-గిటార్ 1 30 రంగనాథ్. 2.10 టి ఆర్. సుబ్రహ్మణ్యం. ఎం రామస్వామి వయోలిన్, డి రామమోహనరావు: మృదంగం. 3.05 ఆటక వారి 6 20లు కథ. 7.15 ప్రభుత్వ కోళ్ళ ఫారమ్ లామ్ వారి చిత్రాల నిర్మాణం పి. హెచ్ రావు. 7 45 యువవాణి- సంగీత కచేరి కార్యక్రమం. సమర్పణ విజయవాణి. అధ్యుదయ కళామిత్ర. 8.30 సమస్యా పూరణం. 9.15 ప్యాబ్‌లెట్ 9.30 జానపద గేయాలు 9.45 కె ఎస్ నారాయణ స్వామి

హైదరాబాద్ — ఎ

ఉ॥ 7.15 శ్రీ వేదాంత పఠనం పఠనం త్రివంగం: కె. జయలక్ష్మి. 8.30 వచనం. చిత్రరంజని. సాహిత్య. 8.20 ఒక్ హాప్పీనెస్ వాహెడ్ : కారెస్టెడ్. 9.30 పిలు కొరిన పాటలు మా॥ 1.10 భక్తి పిలు. 1.30 ఎకోత్సాలినయం, "కథ రచన : కె కమల. 2.10 సమాత్రయం: దూపకం. 3.05 పెద్దమనుషులు — నాటక. రచన : బోయంచి యజ్ఞన్నశాస్త్రి రా॥ 5.30 సందేశాల్ హోస్ : సి. డి. 7.15 ప్రణాళిక ప్రగతి— యాసం : సమర్పణ: ఎ. గంగిరెడ్డి. 7.45 ఈ మాసపు పాట: పేరుపతి ప్రభాకరరావు. 7.50 వి.కె.పి సి 8.45 ఎస్ కాంత. 9.30 జానపద గేయాలు: సమర్పణ : వింజమూరి సీతాదేవి.

మద్రాస్ — ఎ

ఉ॥ 6.40 సుమధుర మణి అయ్యర్. 7.25 హుందుస్థాని. పి మణిల. 7.45 మాయూరం: ఎస్ రాజం. వి. ఎల్. వెంకటేశ్: వయోలిన్ కోయంబతూర్ ఎస్. రామస్వామి: మృదంగం. ఆర్ ఎస్ కృష్ణమూర్తిరావు: మృదంగం. 9.30 హిందీ అన్నుత రామకృష్ణ 10.04 శ్రీ కనకేశ్వర అయ్యంగార్ గారి కచేరీ నుంచి కొన్ని పాటలు. మా॥ 12.50 ఎస్ వి. పూర్ణపురిడి. టి. ఎ. రత్నం. మా॥ 5.04 కె ఎ. లక్ష్మి. 6.05 చిత్రగానం. 8.30 ఎం. ఎస్ గోపాలకృష్ణన్: వయోలిన్. 9.15 మనక్కాల్ ఎస్. సుందరరావు. 10.20 గిన్నిలాలాల్: మెహనాయ్ వి. ఎ. తోగ్: వయోలిన్.

ఆకాశవాణి స్టాఫ్ ఆర్టిస్టుల వేతనాలు

కేంద్రమంత్రి శ్రీ గుజ్రాల్ హామీ

హైదరాబాద్, జూన్ 21— ఆకాశవాణి స్టాఫ్ ఆర్టిస్టులకు కూడా మూడవ వేతన సవరణ సంఘం సిఫారసులను అమలుపరచే విషయంపై ఎదురవుతున్న తర్కలో తన వైఖరి యిన్ని ప్రకటిస్తుందని కేంద్ర సమాచార శాఖ మంత్రి శ్రీ ఐ. కె. గుజ్రాల్ నిన్న హామీ ఇచ్చారు.

వార్తా మండలి సభ్యుడు శ్రీ ఎస్. జనార్దన రెడ్డి నాయకత్వాన యూనియన్ ప్రతినిధి వర్గం ఇక్కడి విమానాశ్రయం వద్ద కలుసుకున్నప్పుడు మంత్రి ఈ హామీ యిచ్చినట్లు హైదరాబాద్ ఆకాశవాణి స్టాఫ్ ఆర్టిస్టుల సంఘ ప్రతినిధి తెలియజేశారు.

సభలు-సమావేశాలు

విజయవాడ, జూన్ 21— వార్షిక రామనవమి కళా కేంద్రం ఆధ్వర్యాన శ్రీ డి.వి. నరసరాజు రచించిన "నాటకం అనే నాటకాన్ని ఈ నెల 22 వ తేదీ రాత్రి ఎనిమిది గంటలకు పెద్దింటి హనుమంతరావు గ్రీజా అయంలో ప్రదర్శిస్తారు.

బడ్జెట్ ప్రతిపాదనకు శాసనమండలిలో సభ్యుని అభ్యంతరం

అధ్యక్షునిచే త్రోసివేత

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 21— బడ్జెట్ ప్రతిపాదనలు చేసే విధానలేదని శాసనమండలిలో సభ్యుడు శ్రీ వి. రామారావు ప్రస్తావించిన వాయిదా అనే ఆర్డరును సభాధ్యక్షుడు శ్రీ రోడ్డ రామస్వామి నెమ్మదిగా తోసివేశారు

ఎమ్మెల్యేలకు జారీచేసిన నోటీసుల ప్రకారం బడ్జెట్ ప్రతిపాదనలు 20 వ తేదీన జరుగవలసి వున్నదని, ఒకవారం వర్జయించిన తేదీని మార్చడం క్రమబద్ధ కాదని, బడ్జెట్ ప్రతిపాదనలు ముందు ఏ కార్యక్రమం చేపట్టడానికి వీలులేదని శ్రీ వి రామారావు అన్నారు.

శ్రీ వి.వి. రావుదారి దీన్ని సమర్థించారు. ఉప ముఖ్యమంత్రి శ్రీ వి. వి. సర్వారెడ్డి వ్యక్తి చేసిన సంబంధిత శ్రీ మోటిలోజు వీరి తాయిదాపై వలసి వచ్చిందని, అందువల్ల నిన్న బడ్జెట్ ప్రతిపాదనలు వీలుకలకపోయిందని, ఇందులకు గవర్నర్ అనుమతి ప్రత్యేకంగా తీసుకొన్నారని చెబుతూ సభాధ్యక్షుడు పాయింట్ ఆఫ్ ఆర్డరును త్రోసివేశారు

ఆ తర్వాత సభా నాయకుడు శ్రీ కృష్ణమూర్తి యాదవ్ బడ్జెట్ ప్రతిపాదించారు

బడ్జెట్‌పై విమర్శలు

(1 వ పేజీ తరువాయి)

రాష్ట్రాభివృద్ధికి కొడుదే విధంగా బడ్జెట్ వున్నదని కాంగ్రెసు పక్షపు శ్రీ గంటా మార్కండేయ అన్నారు

ఆరోగ్యంగావున్న ఆర్థిక మంత్రి తరపున ప్రతిపాదించిన ఆరోగ్యకర బడ్జెట్ వల్ల ప్రజల ఆర్థిక ఆరోగ్యం మరింత దిగజారిపోయే ప్రమాదంకలదని జనసంఘం పక్షపు శ్రీ ఎల్. ఎస్. రాజు వ్యాఖ్యానించారు.

దరల పెరుగుదలను అరికట్టే మార్గాలను మాదించకపోవడంవల్ల అన్ని వస్తువులు అంతంత్యపై, అవేదనను, అసంతృప్తిని వ్యక్తంచేశారు.

వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి కేంద్రం సహాయం ఉత్సాహకరంగా లేదని కమ్యూనిస్టు నాయకుడు శ్రీ వై. వి. కృష్ణారావు అన్నారు.

నీటిపారుదల అభివృద్ధి పథకం, విద్యుత్ శక్తి ఇలాంటి పథకాలు పథకాల ఎర్పాటుకు ఇంకా పెండెంట్ పక్షపు శ్రీ రాజగోపాల నాయుడు హర్షం వ్యక్తంచేశారు

ఈ పథకాలకు అమలుపై ప్రస్తావన లేకపోవడంపట్ల కాంగ్రెసు పక్షపు శ్రీ వి. కృష్ణమోహన్ ఆందోళన వ్యక్తం చేశారు.

